మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
బుధవారం | 16 | సెప్టెంబర్ | 2026 | పేజీలు : 08

# త్వరలో ఇల్లు పట్టాలు..ఇంటింటికీ తాగు నీరు

## అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి : హోం మంత్రి అనిత



2వ పేజీలో

**అనకాపల్లి / నక్కపల్లి , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో ఇల్లు ఉండి పట్టాలు లేని, అర్హులకు త్వరలోనే ఇళ్ల పట్టాలు అందించే చర్యలు చేపడతామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అలాగే జల జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఎలక్ట్రికల్, పీఆర్ (ప్రాజెక్ట్స్), ఎండోమెంట్, పీఆర్ ఇంజినీరింగ్ తదితర శాఖల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను

# జీవీఎంసీలో 98 నుంచి 120 కి పెరిగిన వార్డులు



**- 120 వార్డుల పునర్విభజనను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురణ.**
**- కొత్త వార్డుల పరిధిని నగర ప్రజలు గమనించాలి**
**- కొత్తగా ఖరారైన వార్డుల వారీగా సెప్టెంబర్ 22న ఫొటో ఓటర్ల జాబితాల ప్రచురణ : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 98 వార్డులను 120 వార్డులుగా పునర్విభజిస్తూ ఖరారు చేసిన వార్డుల వివరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్ 14వ తేదీన గెజిట్‌లో ప్రచురించినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుల పునర్విభజనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రక్రియ మేరకు ముందుగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన అనంతరం, వాటిని పరిశీలించి జీవీఎంసీ పరిధిలో 120 వార్డుల పునర్విభజనను ఖరారు చేస్తూ తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కమిషనర్ తెలిపారు. కొత్తగా ఖరారైన 120 వార్డులకు సంబంధించిన పరిధులు, సరిహద్దుల వివరాలను గెజిట్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ మార్పును గమనించి, తాము నివసిస్తున్న ప్రాంతం పునర్విభజన అనంతరం ఏ వార్డు పరిధిలోకి వస్తుందో తెలుసుకోవాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా, పునర్విభజన చేసిన కొత్త వార్డుల ప్రాతిపదికన వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను సెప్టెంబర్ 22వ తేదీన ప్రచురించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సెప్టెంబర్ 15న

# దక్షిణ కోస్తా రైల్వే డీజీమ్ / జనరల్‌గా

# నాగ శ్రీనివాసు రొంగల నియామకం

**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ సర్వీసు 2011 బ్యాచ్ అధికారి నాగ శ్రీనివాసు రొంగల దక్షిణ కోస్తా రైల్వే (రాజశీ=) డిప్యూటీ జనరల్ మేనేజర్ (జనరల్)గా నియమితులయ్యారు. నేడు బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసు రొంగల అనేక సాంకేతిక, వినూత్న కార్యక్రమాలతో అనుబంధం కలిగి ఉన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్ లోకోమోటివ్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, ఎనర్జీ కన్జర్వేషన్ మరియు వినూత్న రైల్వే టెక్నాలజీలలో విస్తృత అనుభవం ఉంది. ప్రస్తుత నియామకానికి ముందు ఆయన దక్షిణ కోస్తా రైల్వేలో డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/లోకో ఢ ఆపరేషన్స్‌గా సేవలందించారు. అలాగే చెన్నై డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ఎలక్ట్రిక్ లోకో షెడ్/రాయపురం మరియు సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ఎలక్ట్రిక్



లోకో షెడ్/అరక్కోణంగానూ పనిచేశారు. ఆయన ఏలూరు సి.ఆర్.ఆర్. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి ఎలక్ట్రికల్ ఢ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో బి.ఇ., బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుండి సిగ్నల్ ప్రాసెసింగ్‌లో ఎం.ఇ. పూర్తి చేశారు.

# త్వరలో ఇల్లు పట్టాలు..ఇంటింటికీ తాగు నీరు

**ఒకటి తరువాయి** వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అనిత అన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**పోలవరం జలాలతో కొత్త అభివృద్ధి**

పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లి జిల్లాకు తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమని మంత్రి అన్నారు. పాయకరావుపేట ప్రాంతంలో పోలవరం కాలువ పరిసరాలను భవిష్యత్తులో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలు, వివిధ వసతులు కల్పిస్తోందని చెప్పారు.

**గ్రామాల్లో సీసీ కెమెరాలు**

గ్రామస్థాయిలో ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హోం మంత్రి సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపేవారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులకు సూచించారు.

**నక్కపల్లి బాయ్స్ హైస్కూల్ మోడల్ స్కూల్‌గా**

నక్కపల్లి బాయ్స్ హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హోం మంత్రి అనిత తెలిపారు. నియోజకవర్గంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**ఇంజినీర్ల సేవలు చిరస్మరణీయం**

ఇంజినీర్స్ డే సందర్భంగా ఇంజినీర్లకు హోం మంత్రి అనిత శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ ఇంజినీరింగ్ రంగానికి విశేష సేవలు అందించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్ల సేవలను స్మరించుకోవాలని అన్నారు. దేశ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర అత్యంత కీలకమని, అభివృద్ధి పనుల్లో వారి నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు.పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని హోం మంత్రి అనిత సూచించారు.

# జీవీఎంసీలో 98 నుంచి 120 కి పెరిగిన వార్డులు

**ఒకటి తరువాయి** నోటిఫికేషన్ జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 01.01.2026ను అర్హత తేదీగా (ఱబ్యుశ్రీఱ-టఎఱఅస్త్ర ఱఛ్వ) పరిగణనలోకి తీసుకొని, తాజా అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాల ఆధారంగా జీవీఎంసీ కొత్త వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి ప్రచురించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జీవీఎంసీకి సంబంధించి ఆయా జోన్ల పరిధిలో వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణ బాధ్యతలను సంబంధిత జోనల్ కమిషనర్లు నిర్వహిస్తారని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. కావున నగర ప్రజలు కొత్తగా ఖరారైన వార్డుల పరిధులను గమనించడంతో పాటు, సెప్టెంబర్ 22న ప్రచురించే వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాల్లో తమ వివరాలను పరిశీలించుకోవాలని కమిషనర్ కేతన్ గార్గ్ కోరారు.

# ఆళ్ల నాని మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం : పల్లా శ్రీనివాసరావు

## మాజీ మంత్రి సేవలను స్మరించుకుంటూ నివాళులు

**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** టీడీపీ నేత, మాజీ మంత్రి ఆళ్ల నాని ఆకస్మికంగా మృతి చెందారనే వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. నాని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

### గాజువాక కోటి గాజుల వినాయక మండపం వద్ద

# సంయుక్త తనిఖీలు

## ట్రాఫిక్ సమస్య, భద్రత, అక్రమ వాణిజ్య స్టాళ్లపై అధికారుల ఆందోళన - ఉచిత దర్శనానికి ఎలాంటి అభ్యంతరం లేదు

**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా దాదాపు 550కి పైగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో కోటి గాజుల వినాయకుడి వద్దకు అపార సంఖ్యలో భక్తులు తరలిరావడంతో జాతీయ రహదారి పక్కన తీవ్రంగా ట్రాఫిక్ స్తంభించిపోవడం, సర్వీస్ రోడ్లు బ్లాక్ అవ్వడం అధికారుల దృష్టికి వచ్చింది. ఈ రద్దీ నియంత్రణ, ప్రజారోగ్యం, భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు సుపీరియర్ అధికారుల సూచనల మేరకు జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ తనిఖీలు చేపట్టింది. జీవీఎంసీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (నార్త్ సబ్ డివిజన్), రెవెన్యూ, ఆర్ ఒబి , మరియు ఫైర్ సర్వీసెస్ అధికారులతో కూడిన జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్ ఘటనా స్థలాన్ని సందర్శించింది. తనిఖీల అనంతరం గాజువాక లా అండ్ ఆర్డర్ సీఐ వాసునాయుడు వివరణ ఇస్తూ… భక్తుల దర్శనాలకు పూర్తి మద్దతు ఉందని, స్వామివారి దర్శనాలకు పందిరి నిర్వహణకు సంబంధించి అధికారుల వైపు నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేవని, అనుమతుల పరంగా ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. అయితే మండపం మూడు వైపులా మూసివేసి ఉండటం, జాతీయ రహదారిపై పార్కింగ్ నిర్వహించడం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందని గుర్తించారు. అత్యవసర సమయంలో తొక్కిసలాట జరిగితే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా భక్తి ముసుగులో జీవీఎంసీ గానీ, ఇతర శాఖల నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా కమర్షియల్ స్టాళ్లు, అమ్యూజ్‌మెంట్స్, యమలోకం (₹100 టికెట్), డైనో పార్క్ (₹80 టికెట్) వంటి ఆకర్షణలు నిర్వహిస్తున్నట్లు అధికారులు పరిశీలనలో కనుగొన్నారు.

**అధికారుల సూచనలు:**

భగవంతుని దర్శనం అందరికీ ఉచితంగా, నిరాటంకంగా లభించాలని, కమర్షియల్ స్టాళ్లను తక్షణమే అక్కడ నుంచి తొలగించి భక్తుల రాకపోకలకు తగినంత స్థలాన్ని కేటాయించాలని నిర్వాహకులకు ఆదేశాలు ఇచ్చారు.

తనిఖీకి వెళ్లిన అధికారుల బృందానికి సహకరించకుండా కొంతమంది నిర్వాహకులు వ్యవహరించిన తీరుపై ఉమ్మడి టీమ్ స్పందిస్తూ, విధి నిర్వహణ ఆధారంగా సమగ్ర నివేదికను సేకరించి తదుపరి చట్టపరమైన చర్యలు (ప్రొసీడింగ్స్) తీసుకుంటామని వెల్లడించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, కేవలం భక్తుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మాత్రమే అధికారుల ముఖ్య ఉద్దేశమని పత్రికా ముఖంగా తెలియజేశారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**పాయకరావుపేట , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో హిందీ దివస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. హిందీ భాష ప్రాముఖ్యతను, భారతీయ సంస్కృతిలో దాని విశిష్ట స్థానాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలతో హిందీ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం హిందీ భాషకు సంబంధించిన అలంకరణలు, సందేశాలతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. విద్యార్థులు హిందీ భాష గొప్పతనాన్ని చాటే విధంగా హిందీ పద్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భాషా సంబంధిత ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి రామరాజు మాట్లాడుతూ… హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదని భారతదేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలను అనుసంధానించే వారధి అన్నారు. విద్యార్థులు హిందీ భాషను నేర్చుకోవడంతో పాటు దాని గొప్పతనాన్ని, భారతీయ సంస్కృతితో ఉన్న అనుబంధాన్ని తెలుసుకోవాలన్నారు. భాషా వైవిధ్యంలో ఏకత్వమే భారతదేశం యొక్క ప్రత్యేకత అని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించడం, వారి సృజనాత్మకతను వెలికితీయడం, భారతీయ భాషలు మరియు సంస్కృతిపై గౌరవభావాన్ని పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డీన్ మనేష్, సి ఇంచార్జి శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జి బి కల్పన, ప్రీ ప్రైమరీ ఇంచార్జి గౌరీదేవి, ఏఓ విజయ్ పాల్గొన్నారు.

# సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

**- ఎమ్మెల్యేలు, అధికారులతో జిల్లా ఇన్చార్జి మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ శ్రీభరత్**
**- ఏర్పాట్లపై కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో పలు అంశాలపై చర్చ**




**విశాఖపట్టణం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** ఈ నెల 19వ తేదీన విశాఖపట్టణం వేదికగా జరిగే పలు కార్యక్రమాలను, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, స్థానిక ఎంపీ శ్రీభరత్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో వర్చ్యువల్ గా పాల్గొన్న వారిద్దరూ అధికారులకు, ఎమ్మెల్యేలకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పట్టాల పంపిణీ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని, అర్హులైన వారందరికీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు అందజేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల నుంచి ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారో తెలుసుకొని వారికి ముందుగానే ఆహ్వాన పత్రాలు అందజేయాలన్నారు. ఆ సమయంలోనే వారు వేదిక వద్దకు ఎలా చేరుకోవాలి, వారికి ఏ గ్యాలరీ కేటాయించామో తెలియజేయాలని చెప్పారు. నిర్ణీత సమయానికి అందరూ చేరుకునేలా.. ప్రతి ఒక్కరికీ ఆహ్లాదకర వాతావరణంలో పట్టాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.

**26,426 మందికి ఇళ్ల స్థల పట్టాలు, కన్వేయన్స్ డీడ్స్ అందజేత : జిల్లా కలెక్టర్**

విశాఖపట్నం జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలు, కన్వేయన్స్ డీడ్స్ పంపిణీకి సంబంధించి మొత్తం 26,426 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ పంపిణీకి సంబంధించిన లైన్ లిస్టింగ్‌ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా భీమిలి 4,198, గాజువాక 5,597, పెందుర్తి 2,896, విశాఖ తూర్పు 5,107, విశాఖ ఉత్తరం 2,425, విశాఖ దక్షిణం 1,228, విశాఖ పశ్చిమం 4,975 మంది లబ్ధిదారులు ఉన్నట్లు వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే కార్యక్రమంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ ఇళ్ల స్థలం, సంబంధిత హక్కు పత్రాలు అందేలా యంత్రాంగం తరపున చర్యలు చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు.

**ఆర్కే బీచ్ పరిసరాల్లో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర**

అలాగే అదే రోజు బీచ్ రోడ్లో సాగర స్వచ్ఛత పేరుతో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరుగుతుందని, దానిలో భాగంగా ఇన్ఫ్రాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన నిర్మల్ సాగర్ పైలెట్ ప్రాజెక్టును కూడా ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిర్మల్ సాగర్ కార్యక్రమంలో భాగంగా బీచ్ క్లీనింగ్, సముద్ర వ్యర్థాల రీసైక్లింగ్, ఉపాధి కల్పన తదితర కార్యాచరణ మార్గాలు ఉంటాయన్నారు. దీనిలో కేంద్ర కార్యదర్శితో పాటు, యూఎన్డీపీ ప్రతినిధులు భాగస్వామ్యం కానున్నారని వివరించారు. అయితే సాసా కార్యక్రమం వేదిక ఇంకా ఫైనల్ కాలేదని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. బీచ్ రోడ్ తో పాటు, గాజువాకలో ఆర్.డబ్ల్యు.ఎస్. ఆధ్వర్యంలో కొనసాగుతున్న టెర్రాస్ కల్చర్, వాన నీటి నిర్వహణ, నరవలోని మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలు పరిశీలనలో ఉన్నట్లు స్పష్టం చేశారు. కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఇతర ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీఆర్ వైద్యారోగ్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ జి. విద్యాధరి, డీసీపీ మేరీ ప్రశాంతి, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాధుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గీతం లో ఘనంగా ఇంజనీర్స్ డే



**భీమునిపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ 166వ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మంగళవారం ఆయనకు ఘన నివాళులర్పించింది. విశ్వవిద్యాలయంలోని విశ్వేశ్వరాయ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం కోర్ ఇంజనీరింగ్ విభాగం డైరక్టర్ డాక్టర్ భరణీ చంద్ర కుమార్, గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.తిరుపతిరావు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ముకుంద్, సీనియర్ ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరాయ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరణీ చంద్ర కుమార్ మాట్లాడుతూ నేటి తరం యువ ఇంజనీర్లు జాతి నిర్మాణంలో పాలు పంచుకోవాలని, ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని, సమకాలీన సాంకేతిక పరిజ్ఞానంతో అవకాశాలను పెంచుకోవాలన్నారు. దేశానికి ఇంజనీరింగ్ నిపుణులు వెన్నెముక లాంటి వారని యువత అంకితభావంతో ఈ రంగంలో నిపుణత సాధించాలన్నారు. స్వలాభాపేక్షలేకుండా దేశ ప్రగతిని కోరి సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ పలు ఆనకట్టలను నిర్మించారని కొనియాడారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

# నిమ్మగడ్డలో వైద్య శిబిరం



**గొలుగొండ , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం పాత మల్లంపేట పంచాయతీ పరిధిలోని నిమ్మగడ్డ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గొలుగొండ వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా వేడి నీటిని మాత్రమే తాగాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఘనంగా నూతన రైస్ మిల్లు ప్రారంభం



**మాడుగుల , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** మండలంలోని గాదిరాయి గ్రామంలో తెన్నేటి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో నూతన రైస్ మిల్లు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. రైతులకు అవసరమయ్యే వివిధ ఉత్పతలను గిట్టుబాటు ధరలకు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ తెన్నేటి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని స్థాపించారు. 2023లో ప్రారంభమైన ఈ కంపెనీ ప్రస్తుతం 756 మంది సభ్యులతో ముందుకు సాగుతోంది. సంస్థ చైర్మన్ పిల్లా అప్పలనాయుడు మరియు 9 మంది డైరెక్టర్ల సహకారంతో ఈ సంఘం పలు సేవా, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే సంఘాన్ని మరింత ఆర్థికాభివృద్ధి దిశగా నడిపించాలన్న లక్ష్యంతో రైస్ మిల్లును తాత్కాలికంగా లీజుకు తీసుకొని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పెంటకోట జగన్నాధరావు, మాజీ ఉప సర్పంచ్ గట్రెడ్డి లక్ష్మి బాబ్జి, సంఘ డైరెక్టర్లు కోట్ని జయమ్మ సన్యాసినాయుడు, లంకెల పోతురాజు, అద్దేపల్లి కొండలరావు, అలాగే యువ నాయకులు వడ్డి రాజ్ కుమార్, అనపగడ్డ అప్పారావు, ఉగ్గిన జగ్గమ్మ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# వైకాపా భీమిలి ఇన్‌చార్జిగా కోరాడ వెంకటరావునే నియమించాలి...!!



## స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలి : పతివాడ గోపి

**ఆనందపురం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** వైకాపా భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి నియామకంపై పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో స్థానిక నాయకత్వానికే అవకాశం కల్పించాలని వేములవలసకు చెందిన యువ నాయకుడు, పూల మార్కెట్ ఆశీల్ కాంట్రాక్టర్ పతివాడ గోపి కోరారు. ఆనందపురం జడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావును భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కోరాడ వెంకటరావు సర్పంచ్‌గా, సహకార సంఘం అధ్యక్షుడిగా, ఎంపీపీగా ప్రస్తుతం జడ్పీటీసీ సభ్యుడిగా వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉందని గోపి తెలిపారు. వివాదాలకు దూరంగా ఉంటూ సౌమ్యంగా వ్యవహరించే నాయకుడిగా ఆయనకు మంచి పేరుందని, పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని వెళ్లే స్వభావం ఆయన సొంతమని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలోని గ్రామాలు, స్థానిక రాజకీయ పరిస్థితులపై అవగాహన ఉన్న నాయకుడికి బాధ్యతలు అప్పగిస్తే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

**యువ నాయకుడిగా గోపి చురుకైన పాత్ర...!**

వేములవలసకు చెందిన పతివాడ గోపి కొంతకాలంగా యువ నాయకుడిగా స్థానికంగా చురుకుగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు, యువత, స్థానిక నాయకులతో మమేకమవుతూ రాజకీయంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ స్థానిక సమస్యలు, ప్రజా అంశాలపై తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడిస్తున్నారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవలస నుంచి పోటీ చేయాలనే ఆసక్తితో గోపి రాజకీయంగా తన బలాన్ని పెంచుకుంటున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**వేములవలసపై ప్రత్యేక దృష్టి..!**

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వేములవలసతో పాటు భీమిలి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుగ్గా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని గోపి అభిప్రాయపడ్డారు. యువతను పార్టీతో అనుసంధానం చేయడంతో పాటు గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం ద్వారా పార్టీకి పునాది బలపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం అవసరమని, అందుకు కోరాడ వెంకటరావు సరైన వ్యక్తి అని స్పష్టం చేశారు.

**పార్టీ అధిష్ఠానం పరిశీలించాలి..!!**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంపికపై పార్టీ అధిష్ఠానం సమగ్రంగా పరిశీలించాలని గోపి కోరారు. స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కోరాడ వెంకటరావుకు బాధ్యతలు అప్పగిస్తే సీనియర్లు, యువత, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఘనంగా వినాయక ఉత్సవాలు



**ఆనందపురం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** మండలంలోని వేములవలస పతివాడ, అట్టాడ వారి వీధిలో వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఉత్సవాలను ఈ ఏడాది కూడా పతివాడ, అట్టాడ వారి వీధికి చెందిన యువత ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.

ఉత్సవాల నిర్వహణకు వేములవలస పూల మార్కెట్ ఆశీల్ కాంట్రాక్టర్ పతివాడ గోపాలరావు ( గోపి) భారీగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మాదకద్రవ్యాలను నివారించాలి..!!



**ఆనందపురం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** విశాఖ సిపి శంఖబ్రత బాగ్చి మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టి యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన 'వికసిత్ భారత్--నో డ్రగ్స్' కార్యక్రమంలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం పోలీస్ బ్యారెక్స్‌లోని సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత శారీరకంగా, మానసికంగా నష్టపోవడంతో పాటు చెడు మార్గాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచి సన్మార్గంలో నడిపించేందుకు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు, యువతతో పాటు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా 'నో డ్రగ్స్' నినాదంతో పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించడంతో పాటు అవగాహన ర్యాలీలు చేపడుతున్నామని చెప్పారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ ప్రధాన కార్యదర్శి గద్దా చిరంజీవి, విశాఖ జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, జోనల్ సలహాదారు కోన ప్రకాశ్, విజయనగరం జిల్లా మహిళా అధ్యక్షురాలు జి.భవాని, విశాఖ జిల్లా మహిళా సభ్యురాలు విజయలక్ష్మి, లీడర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి లాజరస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ ఈ నెల 16,17 తేదీలలో విశాఖ పర్యటన

**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ ఈ నెల 16న అనకాపల్లి పర్యటన అనంతరం సాయంత్రం 6.00 గంటలకు విశాఖపట్నం చేరుకుని రాత్రి బస చేస్తారు. 17వ తేదీ ఉదయం 9 గంటలకు ఎస్సీ సంఘాలు, దళిత నాయకుల తో సమావేశం అవుతారు. అనంతరం 10.గంటల నుండి మధ్యాహ్నం వరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొంటారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘాలు, దళిత నాయకులు మరియు దళిత ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కలెక్టరేట్ కార్యాలయం లోని మీటింగ్ హాల్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం లో పాల్గొంటారు. అనంతరం కొవ్వూరు వెళతారు.

## దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టు ఖాళీ - దరఖాస్తులకు ఆహ్వానం



**దేవరాపల్లి , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** జోన్ – I మరియు II రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, రాజమహేంద్రవరం మరియు అనకాపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వారి మౌఖిక ఆదేశాల మేరకు దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ సబ్జెక్టు బోధన కోసం అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్) నియామకానికి ప్రకటన జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. రాధ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎం.ఎస్.సి (ఫిజిక్స్) లో కనీసం 50% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. ఎంపికైన అభ్యర్థులు కళాశాల సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించవలసి ఉంటుంది. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు సంబంధిత విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను 3 సెట్లు జతచేసి తేదీ 17.09.2026, గురువారం సాయంత్రం 4 గంటల లోపు దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందజేయవలసి ఉంటుంది. అర్హత గల అభ్యర్థులకు తేదీ 18.09.2026 శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, సబ్బవరం, అనకాపల్లి జిల్లాలో డెమో క్లాస్ మరియు ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.


# రాజ్యాంగ అధికరణ కు తూట్లు పొడుస్తున్న అధికార యంత్రాంగం

**- తూ.. తూ...మాత్రంగా గ్రామసభలు**
**- ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ**



**దేవరాపల్లి , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగంలోని 243(ఏ) అధికరణము గ్రామ సభల గురించి చెబుతుందని , ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని 1994 సెక్షన్ (6) గ్రామసభలను సూచిస్తుందని, జి.ఓ.ఎం.ఎస్. నెంబర్. 791 ప్రకారం గ్రామ సభలను పారదర్శకంగా జరిపించాలని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం గ్రామ సభల ద్వారానే సాధ్యమని, అటువంటి గ్రామసభల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మరియు ఆర్.టి.ఐ.జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ అన్నారు. గడిచిన ఏప్రిల్, జూలై నెలలో జరగవలసిన గ్రామ సభల షెడ్యూళ్లు విడుదల చేయకుండా ఒకే రోజు గ్రామంలో గ్రామసభలు జరిపించటం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.రాజ్యాంగ బద్ధమైన గ్రామ సభలు సంవత్సరానికి నాలుగు సార్లు, ఏప్రిల్,జూలై,అక్టోబర్, జనవరి, నెలల్లో జరిపించాలని, జీవో ప్రకారం గ్రామసభలకు వారం రోజుల ముందే ఎంపీడీవో షెడ్యూల్ విడుదల చెయ్యాలని, షెడ్యూల్ విడుదల చేసిన తర్వాత గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో పోస్టర్ అతికించడం ద్వారా, టామ్ టామ్ వేయడం ద్వారా, ఇంకా వివిధ మార్గాలలో ప్రజలకు గ్రామసభల పై అవగాహన కల్పించి ప్రజలను గ్రామసభ లో భాగస్వామ్యులను చేసి..గ్రామ సభలను విజయవంతంగా జరిపించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం దేనని అన్నారు.కానీ జిల్లా అధికార యంత్రాంగం గ్రామసభలను నిర్లక్ష్యంగా తీసుకోవడం విచారకరమని అన్నారు. గ్రామ సభల షెడ్యూల్ విడుదల చేయకపోవడం వలన గ్రామ కార్యదర్శులు ఒకేరోజున గ్రామసభలను తూ..తూ.. మంత్రంగా జరిపించి ముగిస్తున్నారని, కొంతమంది గ్రామ కార్యదర్శులు గ్రామసభలను పారదర్శకంగా జరిపించాలనుకున్నా, షెడ్యూలు విడుదల చేయకపోవడం వలన గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, గ్రామ సభలకు సమాయత్నం కాలేకపోతున్నారని అన్నారు. గ్రామాల్లో జరిగే అన్ని గ్రామసభలకు మండలస్థాయి అధికారుల హాజరు కావాలని ఒకే సమయంలో గ్రామసభలు జరపటం వలన ఇది ఏ రకంగా సాధ్యపడుతుందో అర్థం కావడం లేదని అన్నారు. గ్రామ సభల పై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయక తప్పదని, అవసరం అనుకుంటే ప్రజల తరఫున ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా హైకోర్టులో దాఖలు చేస్తామని కె.వి. రమణ అన్నారు.

# వెయ్యికి పైగా సర్వీస్ టచ్ పాయింట్‌లను అధిగమించనున్న ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్




**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** భారతదేశంలో తమ అమ్మకాల తర్వాత అనుభవాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ దేశవ్యాప్తంగా తమ సర్వీస్ నెట్‌వర్క్‌ను 1,000కు పైగా సర్వీస్ సెంటర్లకు విస్తరించేందుకు ప్రణాళికలను చేసింది. ఈ దీపావళికి ఢిల్లీలో తమ మొదటి ప్రత్యేక ఏఐ ప్లస్ సర్వీస్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనుంది. తమ భౌతిక సేవా మౌలిక సదుపాయాల విస్తరణకు తోడుగా, ఈ బ్రాండ్ ఏఐ ప్లస్ అసిస్టెన్స్ యాప్‌ను కూడా పరిచయం చేస్తోంది. ఇది డివైస్ సపోర్ట్, సర్వీస్ బుకింగ్‌లు, టికెట్ ట్రాకింగ్ , ట్రబుల్షూటింగ్ సహాయాన్ని ఒకే చోట అందించడానికి రూపొందించిన ఒక ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్. ఈ విస్తరణతో, ఇప్పటికే ఉన్న 800కు పైగా సర్వీస్ సెంటర్ల నెట్‌వర్క్‌కు మరో 200కు పైగా సర్వీస్ సెంటర్లు జతచేయబడతాయి. తద్వారా భారతదేశ వ్యాప్తంగా బ్రాండ్ యొక్క అమ్మకాల తర్వాత సేవలు మరింతగా విస్తరించనున్నాయి. ఈ భౌతిక, డిజిటల్ విస్తరణల ముఖ్య ఉద్దేశ్యం, సర్వీస్ రిక్వెస్ట్ చేయడం నుండి దాని పరిష్కారాన్ని ట్రాక్ చేయడం వరకు, ఏఐ ప్లస్ కస్టమర్లకు వారి వినియోగ అనుభవాన్ని మరింత సులభతరం, పారదర్శకంగా మరియు స్థిరంగా చేయడం. ఈ ప్రకటనపై నెక్స్ట్‌క్వాంటమ్ షిఫ్ట్ టెక్నాలజీస్ (ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్) సీఈఓ మాధవ్ షెత్ మాట్లాడుతూ, “స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌ను నిర్మించడం అంటే కేవలం ఒక పరికరాన్ని అందించడం మాత్రమే కాదు. ఏఐ ంలో అసలు అనుబంధం వినియోగదారుడు ఫోన్‌ను సొంతం చేసుకున్న తర్వాత నుంచే ప్రారంభమవుతుంది. 1,000కు పైగా సర్వీస్ టచ్‌పాయింట్‌లను అధిగమించటం, మా మొట్టమొదటి ప్రత్యేక సర్వీస్ సెంటర్‌ను స్థాపించడం , ఏఐ ప్లస్ అసిస్టెన్స్ యాప్‌ను పరిచయం చేయడం వంటివి వినియోగదారులకు అందించే మద్దతును మరింత అందుబాటులోకి, పారదర్శకంగా మరియు నమ్మదగినదిగా మార్చడంలో ముఖ్యమైన ముందడుగు. మా లక్ష్యం చాలా సరళంగా వుంది. అది, మా వినియోగదారులు ఎక్కడ ఉన్నా, నమ్మకమైన మద్దతు వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూడటమే... ”అని అన్నారు.

# యువత -లక్ష్యాలపై ఈ నెల 25న జాతీయ సెమినార్

**విశాఖ , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** యువతలోని లక్ష్యాలను వెలికితీసి అన్నిరంగాల్లో యువత అభివృద్ధి సాధించేందుకు నేషనల్ కాన్సియస్నెస్ అండ్ ది రోల్ ఆఫ్ యూత్ టువార్డ్సహో బిల్డింగ్ ఏ స్ట్రాంగ్ అండ్ ఎంపీ నేషన్ అనే అంశంలో జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు లాంగ్వేజ్ అండ్ లిటరేచర్ విభాగం,హో సెంటర్ ఫర్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్,హో ఏలియన్స్ యూనివర్సిటీ, బెంగళూరు, హింద్విహో అండ్ ఐ సిసిఎన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డా. శ్రీధరన్, డా. అనుపమ తివారి, డా. వివేకానంద సజ్జన్ లు ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9900904821, 9447314292 లో సంప్రదించాలని కోరారు.యువత హింద్వి క్యాంపస్ కవిత లో జాయిన్ కావాలని వారు కోరారు. రీసెర్చ్ పేపర్లను ఈ నెల 24 లోగా తమకు పంపాలన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీలను రక్షించి చెరకు రైతులను ఆదుకోవాలి

**జాతీయ రైతు పరిరక్షణ సమితి డిమాండ్**



**మాడుగుల , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** మన దేశంలోనే వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచి, ఎంతో మందికి అన్నం పెట్టే సహకార, చక్కెర పరిశ్రమల రంగం మన దేశ సంస్కృతిలో, ఆర్థిక వ్యవస్థలో ఒక గొప్ప అరుదైన సంపదగా విరాజిల్లింది. కానీ నేడు అనకాపల్లి జిల్లాలో అటువంటి ప్రాముఖ్యత కలిగిన షుగర్ ఫ్యాక్టరీలు మూతపడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని జాతీయ రైతు పరిరక్షణ సమితి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు అడారి కన్నారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాకు ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర చరిత్రలోనే బంగారు బాతు గుడ్డు లాంటి గోవాడ షుగర్ ఫ్యాక్టరీ, తుమ్మపాల, తాండవ మరియు ఏటికొప్పాక అను నాలుగు షుగర్ ఫ్యాక్టరీలు అనకాపల్లి జిల్లాకు చెందిన రైతుల పాలిట నిజమైన జీవనాడీలుగా నిలిచేవని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాంత రైతులు ఆయా షుగర్ ఫ్యాక్టరీలకు చెరకు తరలించి తమ జీవనం సాగించేవారని, ప్రతి రైతు తమ పొలాల్లో చెరకు పంటలు వేసి ఎంతో సందడిగా ఉండేవారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, స్థానిక గ్రామీణ ఉపాధికి ఎంతగానో తోడ్పడే ఈ షుగర్ ఫ్యాక్టరీలపై ఆధారపడి వేల సంఖ్యలో చెరకు రైతులు, ఉద్యోగులు, కార్మికులు సంతోషంగా బతికేవారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఇంతటి ఘనమైన భవిష్యత్తు, గొప్ప చరిత్ర కలిగిన షుగర్ ఫ్యాక్టరీలు ఒక్కొక్కటిగా మూతబడటంతో, ఒకప్పుడు పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు నేడు ‘సరుగుడు తోటలు’గా దర్శనమిస్తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలు మూత పడటంతో కేవలం రైతులు మాత్రమే కాకుండా, వాటిపై ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఆధార పడి బతికే వేలాది మంది కార్మికుల కుటుం బాలు రోడ్డున పడి దయనీయ స్థితికి చేరుకున్నా యని తెలిపారు. ఇంటింటికి ఉపాధినిచ్చి, మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఈ పరిశ్రమలను రక్షించడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ యంత్రాంగం స్పందించి, మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలని, సంక్షోభంలో ఉన్న చెరకు రైతులకు అండగా నిలిచి ఆయా ఫ్యాక్టరీలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ ప్రాంత రైతులు, ఉద్యోగులు మరియు కార్మికుల కుటుంబాలు ఎంతో వేయి కళ్ళతో ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని అడారి కన్నారావు తన ప్రకటనలో స్పష్టం చేశారు.

# అవంతి కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**తగరపువలస , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులుతో ఇంజనీరింగ్ పితామహులు, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధిగా డా. సత్య ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్, బి.ఎస్.ఎన్.ఎల్, విశాఖపట్నం మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిన్నప్పటి నుండి ఇన్నోటివ్ ఆలోచనలను కలిగి, దేశ ప్రగతికి ఎంతగానో కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి, ఇంజనీరింగ్ విద్యార్థులతో ఉద్దేశించి సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల తరువాత ఇంజినీర్లకే దక్కుతుందని చెప్పారు. ఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ, దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణలకు ఇంజనీర్లు నాంది పలుకుతూ, సమాజ ప్రగతికి విశేష సేవలు అందించాలని తెలిపారు. గౌరవ అతిధిగా డా. బి. తిరుమలరావు, హెడ్ ఆఫ్ ది కంప్యూటర్ సెన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, జె.ఎన్.టీయు-గురజాడ, విజయనగరం మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రత్యేక అతిధిగా వై. శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువత మరోన్నో క్రొత్త, క్రొత్త ప్రయోగాలు చేసి దేశ అభివృద్ధికి ఉపయోగ పడాలని ఆకాక్షించారు. ఇంజనీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో మన భారత జాతి గర్వించదగిని మోహోన్నతమైన వ్యక్తి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని విద్యార్థులకు హితువు పలికారు. టెక్నికల్ క్విజ్, ఐడియాథాన్, పోస్టర్ ప్రెజెంటేషన్, ఎలాక్యూషన్, ప్రాజెక్ట్ ఎక్సపో, ఎస్సై రైటింగ్, ఎక్సపెర్ట్ టాక్స్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాకాలపాడులో పోషణ్ మాసం కార్యక్రమం



**గొలుగొండ , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం పాకాలపాడు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ మాసం--2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించడంతో పాటు తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, గర్భిణీలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరాపల్లి మండల పరిషత్ ఎంపీటీసీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల - మొత్తం 58 కేంద్రాలు

**దేవరాపల్లి , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేవరాపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ ఎన్నికలు 2026 కు సంబంధించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను నేడు (సెప్టెంబర్ 15, 2026) ప్రచురించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) ఆధ్వర్యంలో ఈ జాబితాను విడుదల చేశారు. దేవరాపల్లి మండలంలో మొత్తం 58 ముసాయిదా పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 15న ముసాయిదా జాబితా ప్రచురణ సెప్టెంబర్ 15, 16 తేదీల్లో ప్రజల నుండి అభ్యంతరాలు, వినతుల స్వీకరణ సెప్టెంబర్ 16న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం సెప్టెంబర్ 19న తుది



పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ.పోలింగ్ కేంద్రాల ప్రదేశం, సౌకర్యాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎంపీడీవో కోరారు.

# సీనియర్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సు ప్రారంభం



**భీమునిపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** స్థానిక ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, పీఎంకేవీవై లో భాగంగా 30 మంది విద్యార్థులతో సీనియర్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సు ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవిందరావు, డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ అరుణ, కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్. మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ కోర్సుపై పూర్తి ఏకాగ్రతతో శిక్షణ పొంది, తమ కాళ్లపై తాము నిలబడాలని కోరారు. సీనియర్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సు ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, స్వయం ఉపాధి ద్వారా ఆదాయం సంపాదించి, కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం లో స్పాక్ రాకేష్ దీపక్, మరియు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎస్. అన్నపూర్ణ పాల్గొన్నారు.

# ఏఎం/ఎన్ఎస్ ఇండియా జిమ్నాస్టిక్స్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్ నుండి ఏషియన్ గేమ్స్ 2026లో ఒలంపియన్ ప్రణతి నాయక్

**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** భువనేశ్వర్ లో ఒడిషా ఏఎం/ఎన్ఎస్ ఇండియా జిమ్నాస్టిక్స్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్ ( ఒడిషా ఏఎం/ఎన్ఎస్ జీహెచ్పీఎస్) లో శిక్షణ పొందుతున్న ఒలంపియన్ ప్రణతి నాయక్ సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 4 వరకు ఐచి-నగోయ, జపాన్ లో జరిగే 20వ ఏషియన్ గేమ్స్ 2026లో ప్రాతినిధ్యంవహించడానికి ఎంపిక చేయబడింది. ఏషియన్ గేమ్స్ కోసం ఎంపిక చేయబడిన ఏకైక ఇండియన్ జిమ్నాస్ట్ ప్రణతి మాత్రమే మరియు ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ లో విమెన్స్ వాల్ట్ మరియు విమెన్స్ ఆల్-అరౌండ్ కార్యకలాపాల్లో పోటీ చేస్తుంది. ఉజ్ బెకిస్థాన్ లో ఎఫ్ఐజీ వరల్డ్ ఛాలెంజ్ కప్ 2026లో విమెన్స్ వాల్ట్ లో రజత పతకం సహా ఆమె కనబరచిన శక్తివంతమైన ప్రదర్శనలు ఫలితంగా ఆమె ఎంపిక జరిగింది. ఏఎం/ఎన్ఎస్ ఇండియా హెచ్ఆర్ విభాగ డైరెక్టర్ అషుతోష్ తెలంగ్ మాట్లాడుతూ " ఏషియన్ గేమ్స్ కోసం భారతదేశపు ఏకైక జిమ్నాస్ట్ గా ప్రణతి ఎంపిక చేయబడటం అనేది ఒక గణనీయమైన విజయం మరియు ఇది ఆమె సుస్థిరత, క్రమశిక్షణ మరియు దృఢ సంకల్పాన్ని సూచిస్తోందన్నారు. ఒడిషా ఏఎం/ఎన్ఎస్ ఇండియా జిమ్నాస్టిక్స్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్ లో, ఉన్నతమైన స్థాయిలో పోటీ చేయడానికి అవసరమైన శిక్షణ మరియు మద్దతును అథ్లెట్లకు కేటాయించడానికి మేము ప్రాధాన్యతనిస్తాము. ఐచి-నగోయాలో ప్రణతి భారతదేశపు తరపున ప్రాతినిధ్యంవహిస్తున్నందుకు మేము ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము అని చెప్పారు. ప్రణతి టోక్యో 2020 ఒలంపిక్ గేమ్స్ లో భారతదేశం తరపున ప్రాతినిధ్యంవహించింది మరియు జాతీయ మరియు అంతర్జాతీయ పోటీల్లో శక్తివంతమైన పోటీలను నిరంతరంగా అందచేసింది. 2026లో తాష్కెంట్ లో ఎఫ్ఐజీ వరల్డ్ ఛాలెంజ్ కప్ లో ఆమె రజత పతకం మరియు 54వ ఆల్ ఇండియా రైల్వే జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ షిప్ లో స్వర్ణ పతకం సాధించడంతో పాటు గ్లాస్ గోలో కామన్వెల్త్ గేమ్స్ లో ఆమె భారతదేశం తరపున ప్రాతినిధ్యంవహించిందన్నారు.

# ప్రయాణికుడిని కాపాడిన హెడ్ కానిస్టేబుల్

## హెడ్ కానిస్టేబుల్ కు ప్రశంసల వర్షం



**తుని (అనకాపల్లి) , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** తుని రైల్వే స్టేషన్‌లో రైలు కిందపడి తీవ్ర గాయాలపాలైన ఓ ప్రయాణికుడి ప్రాణాలను అనకాపల్లి జిల్లా ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చంద్రరావు (హెచ్ సి-496) ప్రాణాలకు తెగించి కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు. విశాఖపట్నం నుండి అలప్పీ వెళ్తున్న ధన్‌బాద్ ఎక్స్‌ప్రెస్ తుని రైల్వే స్టేషన్ సమీపంలో నెమ్మదిగా కదులుతున్న సమయంలో, ఓ గుర్తుతెలియని ప్రయాణికుడు రైలు ఎక్కేందుకు ప్రయత్నించి అదుపుతప్పి బోగీ కింద పట్టాలపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆ ప్రయాణికుడికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడ ఉన్న పలువురు భయంతో వీడియోలు తీస్తూ ఉండిపోగా, అదే రైలులో ప్రయాణిస్తున్న హెడ్ కానిస్టేబుల్ చంద్రరావు క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. రైలు ఆగిన వెంటనే కిందకు దిగి, ఏమాత్రం సంకోచించకుండా బోగీ కిందకు పాకుతూ వెళ్లి తీవ్ర గాయాలతో పట్టాల మధ్య చిక్కుకున్న ప్రయాణికుడిని ఒడుపుగా బయటకు లాగి రక్షించారు. అనంతరం బాధితుడిని చికిత్స నిమిత్తం అత్యవసరంగా సమీప ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రయాణికుడిని రక్షించిన హెడ్ కానిస్టేబుల్ చంద్రరావు సాహసానికి రైల్వే సిబ్బంది, ప్రయాణికులు మరియు ఎలమంచిలి రూరల్ ఎస్సై ఉపేంద్ర ఇతర ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. "విధి నిర్వహణలోనే కాకుండా ఎల్లవేళలా ప్రజల రక్షణే పోలీసుల ధ్యేయం" అని చంద్రరావు నిరూపించారని స్థానికులు కొనియాడారు.

# విశాఖపట్నం జామియా మసీదుపై రాష్ట్ర వక్ఫ్ బోర్డు కీలక ఉత్తర్వులు

**- డైరెక్ట్ మేనేజ్‌మెంట్ అమల్లోకి**
**- ప్రస్తుత మసీదు కమిటీ సమర్పించిన రాజీనామాలను రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆమోదం**





**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** విశాఖ నగరం చంగల్రావుపేటలోని చారిత్రాత్మక జామియా మసీదుతో పాటు దానికి అనుబంధంగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్ మరియు ఫిషింగ్ హార్బర్ వద్ద గల షాపుల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ బోర్డు జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ మంగళవారం స్థానికంగా ప్రొసీడింగ్స్ కాపీని అమలు పరిచారు. డైరెక్ట్ మేనేజ్‌మెంట్ విధింపు, ప్రస్తుత మసీదు నిర్వహణ కమిటీ సమర్పించిన రాజీనామాలను రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆమోదించింది. మసీదుతో పాటు అనుబంధ ఆస్తుల నిర్వహణను వక్ఫ్ బోర్డు తన ప్రత్యక్ష నియంత్రణలోకి (డైరెక్ట్ మేనేజ్‌మెంట్) తీసుకుంటూ ప్రొసీడింగ్స్ జారీ చేసింది. చందాలు, విరాళాలపై పాత కమిటీ సభ్యులకు ఎటువంటి చందాలు లేదా విరాళాలు ఇవ్వవద్దని జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ జమాత్ సభ్యులకు మరియు ప్రజలకు స్పష్టం చేశారు. విరాళాలు ఏవైనా ఉంటే మసీదు ఇమామ్ లేదా మౌజన్‌లకు మాత్రమే అందజేసి, తప్పనిసరిగా రసీదు పొందాలని సూచించారు. జామియా మసీదు నిర్వహణ మరియు ఇతర అంశాలపై సమగ్ర విచారణ జరిపేందుకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఎంక్వయిరీని ఆదేశించింది. ఇందులో భాగంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షంషుద్దీన్‌ను విచారణాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదు నిత్య కార్యకలాపాలు, ఇమామ్ మరియు మౌజన్‌ల తదుపరి విధివిధానాలపై జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ వారికి తగిన సూచనలు అందించారు.

# ఇచ్ఛాపురం నుంచి న్యూ జనరేషన్ ఎడ్యుకేషన్‌కు శ్రీకారం

## రైజ్ గ్లోబల్ క్యాంపస్ లోగో ఆవిష్కరణ





**కోటబొమ్మాళి , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతో పాటు, వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇచ్ఛాపురం నుంచి రైజ్ గ్లోబల్ క్యాంపస్ కి శ్రీకారం చుట్టారు. శాంకరి ఎడ్యుకేషనల్ సొసైటీ (రాజాం) ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న రైజ్ గ్లోబల్ క్యాంపస్ లోగోను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రైవేట్ విద్యాసంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల పరిజ్ఞానం మాత్రమే కాకుండా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వివిధ నైపుణ్యాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా వంటి ప్రాంతాల్లో విద్యా రంగంలో కొత్త ఆలోచనలతో ప్రవీణ్ పుల్లట ముందుకు రావడం సంతోషకరమన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్‌లో మంచి నాయకులను తయారు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో రైజ్ సంస్థల అధినేత, శాంకరి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా. ప్రవీణ్ పుల్లట తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రినాథ నిత్య అన్న ప్రసాద పథకానికి రూ.1,01,116 విరాళం



స్థానం తరపున దాతను శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.




**సింహాచలం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** సింహాచల క్షేత్రంలో స్వామివారి సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకానికి విశాఖపట్నం అక్కయ్యపాలెం కు చెందిన ఒక భక్తుడు రూ. 1,01,116/- విరాళాన్ని చెల్లించి రసీదు పొందారు. మంగళవారం సింహాచలం దేవస్థానం ప్రోటోకాల్ కార్యాలయంలో విరాళానికి సంబంధించిన చెల్లింపును పూర్తి చేసి రసీదును పొందారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ అధికారి రామ జోగారావు దాతకు బాండ్‌ను అందజేశారు. అనంతరం దాత స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. దేవస్థానం తరపున దాతను శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** యెందాడ ఎన్ హెచ్ -16 రహదారిపై సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. గోల్లలపాలెం గ్రామానికి చెందిన పిసిని పవన్ శేఖర్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి ఉద్యోగ అవకాశాల కోసం జగదాంబలో నివసిస్తున్నాడు. మధ్యాహ్నం మధురవాడలో బంధువుల ఇంట భోజనం ముగించుకుని పవన్ శేఖర్, ఆకుల ప్రసాద్ కలిసి ద్విచక్ర వాహనంపై జగదాంబకు తిరిగి వస్తుండగా యెందాడ సిగ్నల్ వద్ద వెనుక నుంచి వచ్చిన ఓడీ29జ3636 నంబర్ లారీ వారి వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో పవన్ శేఖర్ తీవ్రంగా గాయపడగా, చికిత్స కోసం మెడికవర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్.టి.ఆర్ పెన్షన్ పథకం దరఖాస్తుకు గడువు పెంచాలి

**అనకాపల్లి , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** రాష్ట్రప్రభుత్వ ఎన్. టి. ఆర్. పెన్షన్ పథకంకు దరఖాస్తు చేసుకునేందుకు గరువు 30వ తారీకు వరకు పెంచాలని సిద్దార్థ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థలు నాగభూషణం డిమాండ్ చేశారు కేవలం 10 రోజులు గడువు మాత్రమే ఇవ్వడం... 12, 13, 14 తేదీలు ప్రభుత్వ శలవు దినాలు పోగా మిగిలినవి 7 రోజులు మాత్రమే అన్నారు ఈ గరువు సరిపోనందున 3 వరకు పొడిగించి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు

# ఆనందపురంలో ఆక్రమణల పర్వం..!!

**- అడ్డుకట్టపడేది ఎప్పుడు?**
**- సెలవు రోజుల్లో చకచకా పనులు**
**- రెవెన్యూ నిర్లక్ష్యంపై మండిపాటు**



**ఆనందపురం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం కుసులవాడ ఘటన మరవక ముందే మరో ఆక్రమణల పర్వం తెరపైకి వచ్చింది. అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల సమీపంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలకు కొందరు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిషత్ కార్యాలయ ప్రహరీని ఆనుకుని ఉన్న ఈ స్థలంపై కొందరు స్థానికుల కన్ను పడిందని, స్థలాలను విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సెలవు రోజుల్లో నిర్మాణ పనులు చేపడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. పేదల పేర్లను అడ్డుపెట్టుకుని నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. శని ఆదివారాలు వినాయక చవితి వరుసగా మూడు రోజులు సెలవు కావడంతో ఇక్కడ గోతులు తీసి నిర్మాణ పనులు చేపడానికి ప్రయత్నిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు, ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలని స్థానికులు సూచిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించడంతో పాటు అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సబ్బవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా






**సబ్బవరం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, సబ్బవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ గారు క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, పెండింగ్ కేసుల ఫైళ్లు, కంప్యూటర్ విభాగం, లాకప్ గది మరియు పరిసరాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణపై సీఐ, ఎస్సై మరియు సిబ్బందికి పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు, సామాన్య ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని సత్వర న్యాయం అందించాలి. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం: దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసులను నాణ్యమైన ఆధారాలతో త్వరితగతిన పూర్తి చేసి, న్యాయస్థానాల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలి. దొంగతనాల నివారణ ఉ గస్తీ: రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, కాలనీలు, జాతీయ రహదారులపై బీట్, పెట్రోలింగ్ ముమ్మరం చేసి నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం: గంజాయి, అక్రమ మద్యం, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించి, నిరంతర నిఘా ఉంచాలి. రోడ్డు భద్రత: ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలి.?ఈ కార్యక్రమంలో సబ్బవరం సీఐ జి.రామచంద్రరావు, ఎస్సై పి.సింహాచలం మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల పేర్లతో ఫేక్ ప్రొఫైల్స్ - రూ.80 వేలు మోసం

## సైబర్ నేరగాడి సహచరుడు అరెస్ట్ - ప్రధాన నిందితుడి కోసం గాలింపు

**విశాఖపట్నం , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలు ఉపయోగించి నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును సైబర్ క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. నగర పోలీస్ కమిషనర్ లిడాక్టర్ శంఖబ్రత బాగ్చి, లి ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు. కేసు వివరాలు: ఫిర్యాదుదారుడు మాజీ సైనికుడు, విశాఖ రేసపువానిపాలెం ప్రిజం కాలేజీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పార్క్‌గా అభివృద్ధి చేయాలని కోరుతూ నారా లోకేష్, నారా బ్రాహ్మణి సంబంధించిన ఫేస్బుక్ అకౌంట్‌లో పోస్ట్ పెట్టాడు. ఇది గమనించిన సైబర్ నేరగాడు మాజీ మంత్రి దేవినేని ఉమా డీపీ పెట్టుకుని వాట్సాప్ వాయిస్, వీడియో కాల్స్ చేసి, తానే దేవినేని ఉమా అన్నట్లు మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని నమ్మించాడు. అలాగే ఇతర పొలిటికల్ లీడర్లు, ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ బాధితుడి వద్ద నుండి రూ.80,000 గూగుల్ పే చేయించుకుని మోసం చేశాడు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.108/2026 U/s 318(4), 319(2), 336(3), 340(2) r/w 61(2), 3(5) BNS మరియు 66-C, 66-D IT Act కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు వెస్ట్ గోదావరి జిల్లా నల్లజర్ల మండలానికి చెందిన ఉప్పలపాటి భార్గవ్ గా గుర్తించారు. ఈ ముఠా సోషల్ మీడియాలో ప్రజలు పోస్ట్ చేసే సమస్యలను గుర్తించి, ప్రముఖ నేతల పేర్లతో ఫేక్ వాట్సాప్ ప్రొఫైల్స్ సృష్టించి, ఫార్మాలిటీ ఖర్చుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తేలింది. తాజాగా ప్రధాన నిందితుడికి సహకరిస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన లిసుదేపల్లి గోపి కృష్ణలిను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు భార్గవ్ కోసం గాలింపు కొనసాగుతోంది. ప్రజలకు విజ్ఞప్తి: సోషల్ మీడియా లేదా వాట్సాప్ ద్వారా తమను మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అని పరిచయం చేసుకుని డబ్బులు అడిగితే నమ్మవద్దని, వ్యక్తిగత ఖాతాలకు డబ్బులు పంపవద్దని పోలీసులు హెచ్చరించారు. సైబర్ నేరాలపై www.cybercrime.gov.in లేదా టోల్ ఫ్రీ నం. 1930 లేదా కమిషనర్ నం. 7995095799 కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# ఎంపీపీ పాఠశాలల్లో ఎస్ ఎంసి పునర్నిర్మాణ ఎన్నికలు - ఎంఈఓ1



**దేవరాపల్లి , సెప్టెంబర్ 15 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తర్వులు ఆర్సి. నెంబర్. ఎస్ ఎస్ -16021/54/2021-సి ఎం ఓ సెకండ్ , తేది 15-09-2026 మరియు మండల విద్యాశాఖాధికారి ( ఎంఈఓ ) ఆదేశాల మేరకు, 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఎలమంచిలి మండలంలోని అన్ని ఎంపీపీ / ఎంపియూపి పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ( ఎస్ ఎం సి) పునర్నిర్మాణ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంఈఓ తెలిపారు.సోమవారం ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్ జారీ చేయగా, 18న మధ్యాహ్నం 2 గంటలకు ఓటర్ల ప్రాథమిక జాబితా ప్రదర్శన, 25న ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అభ్యంతరాల స్వీకరణ, అదే రోజు మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు తుది జాబితా ఖరారు చేయనున్నారు.

29.09.2026న ప్రధాన ఎన్నికలు ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎస్ ఎం సి సభ్యుల ఎన్నిక, మధ్యాహ్నం 1:30కి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక, మధ్యాహ్నం 2 గంటలకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, 3 గంటలకు ప్రథమ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు.ఓటు హక్కు విద్యార్థుల తల్లి లేదా తండ్రి/సంరక్షకులలో ఒకరికే ఉంటుందని, ఎన్నికలకు 50% కోరం తప్పనిసరి అని, కమిటీలో 75% తల్లిదండ్రులు, 50% మహిళలకు కేటాయింపు, ఎస్సీ / ఎస్టీ/ఓబీసీ , దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు దామాషా ప్రాతినిధ్యం ఉంటుందని, కమిటీ పదవీకాలం 2 సంవత్సరాలని తెలిపారు. తల్లిదం డ్రులందరూ హాజరై సహకరించాలని కోరారు.